శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ



**కోవూరు, డిసెంబరు 8, ప్రభాతవార్త :** నెల్లూరులోని వీపీఆర్ నివాసంలో ఆదివారం ముఖ్యమంత్రి సహాయనిధికి సంబంధించిన చెక్కులను కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి వారి కుటుంబ సభ్యులకు , బాధితులకు అందజేశారు. కోవూరు మండలం పాటూరు గ్రామానికి చెందిన మట్టెం కృష్ణయ్యకు ఒక లక్షా 62 వేలు, ఇందుకూరుపేట మండలం కొత్తూరు గ్రామానికి చెందిన పూనమల్లి వెంకటరమణయ్యకు 1,03,327 రూపాయలు, కోవూరు మండలం లేగుంటపాడు గ్రామానికి చెందిన స్వర్ణ సుబ్బమ్మకు రూ. 81 వేలు, బుచ్చి మండలం దామరమడుగు గ్రామానికి చెందిన ఏటూరికి రూ. 1,42,290లు, మైపాడు గ్రామానికి చెందిన పల్లికొండ శ్రీనివాసులు 119386 రూపాయలు, బండి సుందీప్‌కు 1,64,733 రూపాయలు, బుచ్చి మండలం పెనుమల్లి గ్రామానికి చెందిన భస్కర్‌రెడ్డి రూ. 84 వేలు మొత్తం 8,56,773 రూపాయలను ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను వారి కుటుంబ సభ్యులు, బాధితులకు పంపిణీ చేశారుఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు జెట్టి రాజగోపాల్‌రెడ్డి, వీరేంద్ర చౌదరి,, తదితరులు ఉన్నారు.

# మానవతా విలువలు ఉన్న ప్రభుత్వం మాది

## కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి




**కోవూరు, డిసెంబరు 8 ప్రభాతవార్త :** మానవతా విలువలు కలిగిన ఏకైక ప్రభుత్వం మాదేనని, అటువంటి విలువలు ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. వీపీఆర్ నివాసంలో ఆదివారం అనారోగ్య బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధికి సంబంధించిన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనారోగ్య బాధితులను వెంటనే ఆదుకున్న ముఖ్యమంత్రికి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఇటువంటి ప్రభుత్వం కావాలనే ప్రజలు ఓట్లు వేసి బ్రహ్మరథం పట్టారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను క్రమం తప్పకుండా నెరవేరుస్తూ ముఖ్యమంత్రి ముందుకు సాగుతున్నారన్నారు. ఇటువంటి ప్రభుత్వానికి ప్రజల అండదండలు ఎల్లవేళలా ఉండాలని ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు జెట్టి రాజగోపాల్‌రెడ్డి, వీరేంద్ర చౌదరి, తదితరులు ఉన్నారు.

# వారం రోజుల్లో 6 లారీలు రేషన్ బియ్యం పట్టివేత



**కావలి, డిసెంబర్ 8 ప్రభాతవార్త** కావలి ప్రాంతంలో పట్టుమని వారం రోజులు గడవకముందే 6 రేషన్ బియ్యం లారీలను కావలి పోలీసులు పట్టుకుని సంచలనం సృష్టించారు. అందులో భాగంగా ఆదివారం కావలిరూరల్ పోలీసుస్టేషన్ పరిధిలో రూరల్ సిఐ జి.రాజేశ్వరరావు ఆదేశాలమేరకు రూరల్ ఎస్ఐ తిరుమలరెడ్డి సిబ్బందితో రేషన్ బియ్యం లోడులారీని పట్టుకున్నారు. గౌరవరం పార్కింగ్ పాయింట్‌వద్ద నేషనల్ హైవేపై వాహనాలు తనిఖీ చేస్తుండగా ఈ రేషన్ బియ్యం లారీ పట్టుబడింది. ఈ లారీలో 172 రేషన్ బియ్యం బస్తాలు ఉన్నట్లు ఎస్ఐ తిరుమలరెడ్డి తెలిపారు. లారీ డ్రైవర్ కండిపల్లి రాము అతనిని అరెస్ట్‌చేసి కేసు నమోదుచేశారు. పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు ఈ దాడులు నిర్వహించారు. కావలి పట్టణంలోని రైస్‌మిల్లుల ద్వారా అక్రమంగా తరలివెళుతున్న 5 లారీలను పోలీసులు పట్టుకున్నారు. ఇప్పుడు మరోలారీ నేషనల్ హైవే మీదుగా వెళుతుండగా పోలీసులు పట్టుకున్నారు.

# ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే ఇంటూరి



**కందుకూరు, డిసెంబర్ 8, ప్రభాతవార్త** నెల్లూరు పార్లమెంటు సభ్యులుగా గెలిచిన తర్వాత తొలిసారి కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి విచ్చేసిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి ఘన స్వాగతం పలికిన కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. పట్టణ ,గ్రామ పార్టీ నాయకులు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుని సత్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షుడు మాదాల లక్ష్మీ నరసింహం, రాష్ట్ర పార్లమెంట్ మరియు నియోజకవర్గ అనుబంధ సంఘాల నాయకులు, గ్రామ పట్టణ వార్డు అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా పోలీసుల స్పెషల్ డ్రైవ్




**నెల్లూరు క్రైమ్, డిసెంబర్ 8, ప్రభాతవార్త :** జిల్లా వ్యాప్తంగా అన్ని కూడళ్ళు, హైవే, ప్రవేశం, నిష్క్రమణ ప్రాంతాలలో పోలీసులు శనివారం అర్ధరాత్రి విస్తృతంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలకు సంబంధించి జిల్లా ఎస్పీ జీ.కృష్ణకాంత్ మాట్లాడుతూ క్షుణ్ణంగా వాహనాలు చేసి తనిఖీ చేసి, నేరపూరిత కార్యక్రమాలు జరగకుండా, అక్రమ రవాణా అడ్డు కట్టకు ముమ్మరంగా చర్యలుతీసుకోవాలన్నారు. లైసెన్స్ లేని, మద్యం సేవించి వాహనాలు నడపడం, ర్యాష్ డ్రైవింగ్ వంటివి నిర్మూలించాలన్నారు. అతివేగం, ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, ఓవర్‌లోడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, ఆటో సైడ్ సిట్టింగ్, డెఫెక్టీవ్ నంబర్ ప్లేట్స్, అనధికార పార్కింగ్ మొదలైన ఉల్లంఘనలకు జరిమానాలు విధించాలని ఆదేశాలు జారీ చేశారు. జాతీయ రహదారులపై రాంగ్ రూట్ లలో వెళ్ళవద్దని, గమ్యాలకు క్షేమంగా చేరాలని, ఇతరులకు, ప్రాణనష్టం జరగకుండా తమ ప్రాణాలను రక్షించుకోవాలని సూచించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ విజబుల్ పోలీసింగ్ ముమ్మరం చేయాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఓపెన్ డ్రింకింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసి రూ.75,125లు జరిమానా విధించారు.

# కండలేరులో 55.072 టీయంసీల నిటిమట్టం



**కండలేరుడ్యాం (రాపూరు), డిసెంబరు 8, ప్రభాతవార్త** మండలంలోని కండలేరు జలాశయంలో ఆదివారం ఉదయానికి55.072 టీయంసీల నిటిమట్టం నమొదు అయినట్లు కండలేరు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. ఇందులో సోమశిల.కండలేరు వరద కాలువ ద్వారా 3500 క్యూసెక్కులు,వరదనీటి రూపేణా 200 క్యూసెక్కుల చోప్పున మొత్తం 3700 క్యూసెక్కులు ఇన్‌ఫ్లోగా జలాశయంలోకి వస్తుండగా అవుట్‌ఫ్లోగా జలాశయం హెడ్ రెగ్యులేటర్ నుండి 1665 క్యూసెక్కులు,లో లెవల్ స్లూయిస్ ద్వారా 10 క్యూసెక్కులు, హైలెవల్ కెనాల్ ద్వారా 120 క్యూసెక్కులు చోప్పున మొత్తం 1795 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు.

# అమరజీవి.. భవిష్యత్తు తరానికి ఆదర్శనీయం





## పొట్టిశ్రీరాములు త్యాగఫలితమే మన రాష్ట్రం

### కందుకూరులో ఘనంగా జరిగిన అమరజీవి విగ్రహావిష్కరణ

### ముఖ్యఅతిధులుగా పాల్గొన్న ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యే ఇంటూరి

### విగ్రహాలు మన గత చరిత్రకు నిదర్శనాలు

### మాహానుభావుల గొప్పతనాన్ని భవిష్యత్తు తరాలకు తీసుకెళ్లాలి ఎంపీ

**కందుకూరు, డిసెంబర్ 8, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా ముద్దుబిడ్డ అమరజీవి శ్రీ పొట్టిశ్రీరాములు జీవితం భవిష్యత్తు తరాలకు ఆదర్శనీయమని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం కందుకూరు పట్టణంలో ఆర్యవైశ్య సభ్యులు నూతనంగా ఏర్పాటు చేసిన కాంస్య విగ్రహ ఆవిష్కరణలో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ డూండి రాకేష్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ముందుగా కందుకూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీకార్యాలయానికి చేరుకున్న ఎంపీ వేమిరెడ్డికి పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుతో కలిసి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి అమ్మవారిని దర్శించుకన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహాన్ని ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యే ఇంటూరి, డూండి రాకేష్ ఆవిష్కరించారు. విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు జిల్లా ప్రతిష్ఠను దేశ వ్యాప్తం చేసిన శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వాసి కావడం గర్వించదగ్గ విషయమన్నారు. అలాంటి గొప్ప వ్యక్తిని గుర్తు చేసుకుంటూ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసిన కందుకూరు ఆర్యవైశ్య సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. విగ్రహాలు మన గత చరిత్రకు నిదర్శనాలని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో మన రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 45 వేల పాఠశాలల్లో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఆర్యవైశ్యులు అంటే నమ్మకానికి పెట్టింది పేరని, భక్తిభావం ఉంటుందన్నారు. ప్రజలు గత ఎన్నికల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయగల ఏకైక నాయకుడు నారా చంద్రబాబునాయుడు మాత్రమేనని విశ్వసించి కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారని తెలిపారు. దానికి అనుగుణంగా మన ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడంతో పాటు రాష్ట్రాన్ని అభివృద్ధి దిశలో నడిపించే విధంగా పని చేస్తుందని వివరించారు. ఎన్నికల సమయంలో ఆర్యవైశ్యులు ఎంతో మద్దతు ఇచ్చి అత్యధిక మెజార్టీతో గెలిపించారని చెప్పారు. ఎన్నికల సందర్భంగా ఆర్యవైశ్యులకు ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేర్చుతామని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ పెద్దలు నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మన నియోజకవర్గంలో అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నందుకు ముందుగా కందుకూరు నియోజకవర్గం ఆర్యవైశ్యులు, ప్రజల తరుపున ధన్యవాదాలు తెలియజేశారు. శ్రీ పొట్టి శ్రీరాములు మద్రాస్ రెసిడెన్సీలో తెలుగు ప్రజల ఇబ్బందులు గమణించి ప్రత్యేక రాష్ట్రం కోసం 58 రోజులు నిరాహార దీక్ష చేసి తన ప్రాణాలను త్యాగం చేశారని గుర్తు చేశారు. ఈ ప్రాంతంలో ఆర్యవైశ్యులు వ్యాపారాలను సంతోషంగా ఉండేలా రాష్ట్రం అభివృద్ధి చెందేలా తెలుగు ప్రజలు అందరూ కలిసికట్టుగా పని చేయాలని, తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీలు కలిసికట్టుగా పని చేస్తూ ప్రజల సంక్షేమం కోసం ముందుకు సాగుతున్నాయని ఎమ్మెల్యే తెలియజేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారథ్యంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ నాయకులు నారా లోకేష్ సారథ్యంలో రాష్ట్రం అభివృద్ధి వైపు పరుగులు పెడుతుందని చెప్పారు. రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ రాకేష్ మాట్లాడుతూ కందుకూరు నియోజకవర్గంలో ఆర్యవైశ్యులకు ఏదైనా కష్టం వచ్చిన వారికి అండగా ఉండటానికి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ముందుంటారని తెలిపారు. స్వర్గీయ పొట్టి శ్రీరాములు వర్ధంతిని డిసెంబర్ 15 ఆత్మార్పణ దినోత్సవంగా జరపాలని నిర్ణయించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి రాష్ట్ర ఆర్యవైశ్యుల సంఘం తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య డైరక్టర్ తటవర్తి వాసు, నెల్లూరు పార్లమెంటు అధ్యక్షులు దర్శి హరికృష్ణ, ఆర్యవైశ్య మహాసభ ఆర్గనైజింగ్ సెక్రటరీ పల్లపోతు వెంకటేశ్వర్లు, ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షులు కోటా హనుమంతరావు, పట్టణ మండల పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, నార్నే రోశయ్య, జనిగర్ల నాగరాజు, మాదాల లక్ష్మీ నరసింహం, విగ్రహ కమిటీ నిర్వాహకులు ఆర్యవైశ్య సోదరులు, కూటమి నేతలు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# పేరెంట్స్ మీటింగ్ పై ఎమ్మెల్సి పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఫైర్



**నెల్లూరు రూరల్, డిసెంబర్ 8, ప్రభాతవార్త** కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక దాడులు దౌర్జన్యాలు ఎక్కువ అవుతున్నాయని అన్నారు. ఆదివారం వైఎస్ఆర్సిపి సిటీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడుతూ రాయచోటిలో టీచర్ పై దాడి చేసి స్టూడెంట్స్ చంపేస్తే ప్రభుత్వం ఉంతవరకు స్పందించకపోవడం దారుణం అన్నారు. ఇప్పటికీ బాధిత కుటుంబానికి న్యాయం జరగలేదని చెప్పారు. పేరెంట్స్ టీచర్స్ మీటింగ్.. టీడీపీ పబ్లిసిటీ మీటింగ్ లాగా మారింది ఎద్దేవా చేశారు. డైవర్షన్ కోసమే పేరెంట్స్ టీచర్స్ కార్యక్రమాన్ని ప్రభుత్వం అట్టహసంగా నిర్వహించిందని విమర్శించారు. పేరెంట్స్ కంటే టీడీపీ నేతలే కార్యక్రమానికి హాజరయ్యారు తెలిపారు. పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ పేరుతొ టీచర్స్ ని ప్రభుత్వం టార్చర్ పెడుతున్న రు. నాడు నేడు ద్వారా స్కూల్స్ ని జగన్ డెవలప్ చేస్తే.. అందులో పేరెంట్స్ మీటింగ్స్ పెట్టి.. జగన్ పై విమర్శలు చెయ్యడం సిగ్గు చేటు అన్నారు. 75 వేల కోట్లు ఖర్చు పెట్టి.. స్కూల్స్ ని మాజీ సీఎం జగన్ అభివృద్ధి చేశారని గుర్తుచేశారు. స్కూల్స్ లో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి కార్యక్రమాలను కూటమి ప్రభుత్వము పట్టించుకోవడం లేదుఅన్నారు. 117 జిఓని రద్దు చేస్తామని చెప్పిన చంద్రబాబు.. టీచర్స్ ని మోసం చేస్తున్నారు. 10,700 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులజ్ చెయ్యకపోవడంతో వారు రోడ్డున పడ్డారన్నారు. పెండింగ్ ఫీజ్ రియంబర్స్ ఇవ్వకపోవడంతో స్టూడెంట్స్ అనేక ఇబ్బందులు పడుతున్నారు. తల్లికి వందనం ఇవ్వకపోవడంతో డ్రాపౌట్స్ ప్రభుత్వ పాఠశాలలో సంఖ్య పెరుగుతోంది తెలిపారు.

# భారతదేశం ఐక్యమత్యంగా ఉందంటే దానికి బీజేపీ కారణం

### కులమతాలకు వర్గాలకు తావు లేకుండా పాలించే ఏకైక పార్టీ బీజేపీ

### ఆత్మీయ సమావేశంలో సన్నపరెడ్డి సురేష్



**ఉదయగిరి, డిసెంబర్ 8, ప్రభాతవార్త** కుల, మతాలకు వర్గాలకు తావు లేకుండా పరిపాలించే పార్టీ భారతీయ జనతా పార్టీ అని ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపరెడ్డి సురేష్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఉదయగిరిలోని కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం ఐకమత్యంగా ఉందంటే దానికి ప్రధాన కారణం బీజేపీ అన్నారు. చిన్నతనం మంచి బీజేపీ కార్యకర్తగా ఎదిగానన్నారు. తన సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం బీజేపీలో ఎన్నో పదవులు కట్టబెట్టి జాతీయ, రాష్ట్ర స్థాయిలో ముందు వరుసలో నిలబెట్టిందన్నారు. అలాగే ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతం కొరకు పాటుపడాలన్నారు. కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా ఆదుకునేందుకు తాను సిద్దంగా ఉన్నానన్నారు. పార్టీ ఉనికి కోసం ఎన్నో లాఠీ దెబ్బలు తగిలాయని, ఎంతో మంది కక్ష పూరితంగా తనపై కేసులు బనాయించారన్నారు. అవన్నీ ఎదుర్కొనే నేడు ఈ స్థాయిలో ఉన్నానన్నారు. అనంతరం ఉదయగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ ముడమాల రమేష్‌రెడ్డి మాట్లాడుతూ తన చిన్నతనం నుంచే బీజేపీ అంటే తనకు ఇష్టమని తెలిపారు. నెల్లూరు జిల్లాలోకి వెళ్తే బీజేపీ అంటే సన్నపరెడ్డి సురేష్‌రెడ్డి పేరు చెబతారని పేర్కొన్నారు. అలాంఇ మహానేత అడుగుజాడల్లో నడిచేందుకు తాను సిద్దంగా ఉన్నానన్నారు. తన ఎదుగుదలకు బీజేపీ పార్టీ ప్రధాన కారణం అన్నారు. అనంతరం తలపై కిరీటం తొడిగి, శాలువా కప్పి, పూల బొకేతో సురేష్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. సమావేశం ముగింపు సందర్భంగా జాతీయ గీతం ఆలపించి సభ్యులందరికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు వంశీధర్‌రెడ్డి, ఉదయగిరి నియోజకవర్గ నాయకులు భరత్‌రెడ్డి, వెంకట స్వామి నాయుడు, ఆవుల రోశయ్య, రమణయ్యలతో పాటు అన్ని మండలాల కార్యకర్తలు పాల్గొన్నారు.

# జొన్నవాడ ఆలయ ఇఓపై విచారణ



**బుచ్చి డిసెంబర్ 8 ప్రభాతవార్త** జొన్నవాడ ఆలయ ఇఒ ఆర్వభూమి శ్రీనివాసులురెడ్డిపై ఆదివారం విచారణ జరిగింది. విచారణ అధికారిగా పెంచలకోన ఆలయ ఇఒ డిప్యూటి కమీషనర్ శ్రీనివాసులురెడ్డి వ్యవహరించారు. బుచ్చిరెడ్డిపాళెంకి చెందిన రాజా మల్లికార్జున అనే వ్యక్తి ముఖ్యమంత్రికి,దేవాదాయశాఖ మంత్రికి, ఎమ్మెల్యేకి, లోకాయుక్తకి ఫిర్యాదు చేయగా ఆ ఫిర్యాదుపైన విచారణ చేపట్టినట్లు విచారణాధికారి తెలిపారు.ఇరువురి వాంగ్మూలం తీసుకొని ఉన్నతాధికరులకు తెలియజేస్తానని విచారణాధికారి తెలిపారు.అనంతరం బాధితుడు రాజా మల్లికార్జున స్థానిక విలేఖర్లతో

## న్యాయం జరిగే వరకు పోరాడతానంటున్న భక్తుడు

మాట్లాడుతు జొన్నవాడ దేవస్థానం ఆలయ ఇఒ ఆర్వభూమి శ్రీనివాసులురెడ్డి భక్తుల పట్ల వ్యవహరిస్తున్న తీరు బాగులేదని ఆయన ఆరోపించారు. సుదూర ప్రాంతాల నుండి శ్రీమల్లికార్జునస్వామి,కామాక్షితాయిని దర్శించుకోవాలని వచ్చిన భక్తులపట్ల ఇఒ వ్యవహరించిన తీరు బాగులేదని విమర్శించారు. విచారణ అధికారి న్యాయం చేస్తామని చెప్పారు దానిని నేను విశ్వసిస్తున్నానను.కాని ఈవిషయంపై దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి,ఎమ్మెల్యే ప్రశాంతరెడ్డి స్పందించకుంటే ఈ విషయాన్ని హిందూధార్మి సంస్థల దృష్టికి తీసుకొని వెళ్ళి పోరాటం చేస్తానని అన్నారు. విజయదశిమి సమయంలో నేను మాల వేసుకొని కుటుంబ సమేతంగా స్వామి అమ్మవారిని దర్శించుకునేందుకు ఆలయానికి వస్తే ఇక్కడ వసతులు సక్రమంగా లేవు, అన్నదానంలోకి వెళితే నన్ను నిర్లాక్ష్యణంగా చొక్కాపట్టుకొని నా కుటుంబసభ్యుల ఎదురుగా నన్ను బయటకు లాగి వేశారు. ఇదేనా భక్తులకు ఇచ్చే గౌరవం అని ఆయన ఆవేదన భరితంగా మాట్లాడారు. ఈ ఇఒ వల్ల దేవస్థానం ప్రతిష్ట దెబ్బతింటోందని అన్నారు. విజయదశిమి సమయంలో భక్తులకు సరిగా వసతులులేవు, కార్తిక మాసం ఎంత మాత్రం జరిగిందో ఒక్కసారి విచారణ చేయాలని అన్నారు. దయ చేసి పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడ ఆలయం ప్రతిష్టను కాపాడాలని రాజా విజ్ఞప్తి చేశారు.



## నేడు దివ్యాంగులు, వృద్దుల ప్రయోజనాలపై అవగాహన సదస్సు

**సైదాపురం, డిసెంబర్ 8, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన సైదాపురంలో కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన సంయుక్త ప్రాంతీయ కేంద్రం(సీఆర్పీ) నెల్లూరు వారి ఆధ్వర్యంలో వికలాంగులకు, వృద్దులకు వివిధ ప్రయోజనాలు చేకూర్చుటకు సోమవారం ప్రత్యేక క్యాంపు నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీఓ పురుషోత్తం శివకుమార్ తెలిపారు. వారికి యంత్రములు, వీల్‌చైర్స్, మూడు చక్రాల బండ్లు మొదలగు ఉపకరణాల కొరకు ఎంపిక చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. అధిక సంఖ్యలో విద్యార్థులు, వృద్దులు పాల్గొనాలని ఆయన కోరారు.

## సబ్సిడీతో వరి విత్తనాలు అందించాలి



**బిట్రగుంట డిసెంబర్ 8(ప్రభాతవార్త ) :** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న నారుమడులకు వెంటనే 100% సబ్సిడీతో విత్తనాలు అందజేయాలని వైసీపీ మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు డిమాండ్ చేశారు. బోగోలులో ఆదివారంఖి ప్రభాతవార్తఖి తో మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు బోగోలు మండలంలో అనేక నారుమరులు దెబ్బ తినడం జరిగిందని,గతంలో తుఫాను కారణంగా దెబ్బతిని నటువంటి నారుమడులను వ్యవసాయ శాఖ అధికారులు పరిశీలించి నష్టపోయిన రైతులకు సబ్సిడీపై ప్రభుత్వం విత్తనాలు మంజూరు చేసేది కానీ ప్రస్తుత పరిస్థితుల్లో రైతులను పట్టించుకునే వారే కరువయ్యారు ఈ మధ్య కురిసిన భారీ వర్షాలకు బోగోలు మండలంలోని అనేకమంది రైతులు నార్లు పోసుకొని అవి మునిగిపోవడంతో పూర్తిగా నష్టపోవడం జరిగింది కావున ప్రభుత్వం వారు వెంటనే స్పందించి వ్యవసాయ శాఖ వారు దెబ్బతిన నారుమడులను పరిశీలించి రైతులకు వెంటనే 100% సబ్సిడీతో వరి విత్తనాలు మంజూరు చేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు.

## పాఠశాల కు గ్రిల్స్ వితరణ



**బిట్రగుంట డిసెంబర్ 8(ప్రభాతవార్త )** బోగోలు మండలం కోవూరు పల్లి ప్రాథమికపాఠశాలకు గ్రిల్స్ ఏర్పాటు కొరకు 45 వేల సొంత నిధులతో టీడీపీ నేత ఇందుపూరు రామమోహన్ రెడ్డి తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం స్కూల్ నందు ఏర్పాటు చేయడమైనది.మెగా పేరెంట్ డే రోజున స్కూలు ప్రధానోపాధ్యాయులు శాలువాతో సత్కరించ డమైనది. ఆయన ధాత్రుత్వాన్ని పలువురు ప్రశంసలు పొందారు.

## మారితే మీ బతుకులు సుఖమయం



**కోవూరు, డిసెంబరు 8 ప్రభాతవార్త :** కోవూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో అనుమానితులుగా.. రౌడీ షీటర్లుగా.. కేడీలుగా వివిధ కేసుల్లో నిందితులుగా ఉన్న వ్యక్తులకు ఆదివారం పోలీస్‌స్టేషన్ ప్రాంగణంలో కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్ ప్రత్యేక కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి నేరప్రవృత్తిని మానుకుని పాత జీవితానికి స్వస్తి చెప్పి తమ తీరు మార్చుకుని సమాజంలో కలిసిపోవాలని ఈ సందర్భంగా ఆయన వారికి సూచించారు. వివిధ కేసుల్లో ఉన్న వారి కదలికలపై ప్రత్యేక నిఘా కూడా ఏర్పాటు చేయడం జరిగిందని, ఎక్కడైనా దౌర్జన్యాలకు గానీ, గొడవలకు గానీ పాల్పడితే అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## పదవ తరగతికి ప్రత్యేక తరగతులు ప్రారంభం



**కోవూరు, డిసెంబరు 8 ప్రభాతవార్త :** కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఆదివారం పదవ తరగతి విద్యార్థులకు రానున్న పదవ తరగతి పరీక్షలకు సంబంధించి ప్రత్యేక తరగతులు ప్రారంభం అయ్యాయి. ఆదివారం పాఠశాలకు చెందిన హిందీ ఉపాధ్యాయులు శ్రీలక్ష్మి, కరిమున్నిసా, షమీమ్‌లు ప్రత్యేకంగా చొరవ తీసుకుని రానున్న పరీక్షలకు సంబంధించి ప్రత్యేకంగా వారికి పరీక్షలకు సంబంధించి విషయాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేలా చర్యలు తీసుకున్నారు. ఈ ప్రత్యేక తరగతులు పరీక్షలు ప్రారంభం అయ్యే వరకు కొనసాగుతాయని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీ రాణి తెలిపారు.

## గిరిజనులను మోసం చేస్తున్న ప్రభుత్వాలు



**నెల్లూరు, డిసెంబర్ 8, ప్రభాతవార్త-వైద్యం :** స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి నేటి వరకు ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న మైదాన ప్రాంత గిరిజనులను మోసం చేస్తున్నాయని భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పొట్లూరు శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మ భూషణ్ శ్రీ వెన్నలకంటి రాఘవయ్య పంతులు జన్మదినం సందర్భంగా నాల్గో తారీఖు ఆరో నెల, 2025 సంవత్సరంలో మైదాన ప్రాంత గిరిజనుల రాజకీయ ప్రాతినిధ్య సదస్సు నిర్వహించి మైదానం ప్రాంత గిరిజనుల ఆత్మగౌరవ యాత్రని నిర్వహించనున్నామని అన్నారు. ఈ యాత్రలో మైదాన ప్రాంత గిరిజనులంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు. యాత్ర ద్వారా మైదనా ప్రాంత గిరిజనులకు జరుగుతున్న అన్యాయాన్ని ఎలుగెత్తి చాటి ప్రభుత్వ దృష్టికి తీసుకుని వెళ్తామన్నారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో 294 అసెంబ్లీ స్థానాల్లో ఎస్టీలకు 18 స్థానాలు కేటాయిస్తే అన్ని స్తానాలు ఏజెన్సీ ప్రాంతాల్లో కేటాయించారని ఆయన ఆరోపించారు. అవి కూడా ఏజెన్సీ ప్రాంతంలోనే కేటాయించారని విమర్శించాడు. మిగిలిన 4 అసెంబ్లీ స్థానాలు ఎస్టీలకు ఇవ్వకుండా ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయని మండిపడ్డారు. 2026 లో డీలిమిటేషన్ కమిటీలో మైదాన ప్రాంత గిరిజనులు అంతా ఏకతాటిపై నిలిచి ప్రభుత్వానికి వినతిపత్రాలను అందజేయాలన్నారు. లేకపోతే మన భావి తరాల వారికి ద్రోహం చేసిన వాళ్ళం అవుతామన్నారు. మైదానం ప్రాంత గిరిజనుల సదస్సు నిర్వహించే ముందు ముఖ్యమైన కార్యకర్తలు, నాయకులు జనవరి నెలలో ఒక సమావేశం ఏర్పాటు చేసుకుని అందరి ఆలోచనలు తెలుసుకోవడం, సదస్సు ఎక్కడ నిర్వహించాలి, ఎలా నిర్వహించాలి, సదస్సుకు జన సమీకరణ 5 వేల మందికి తగ్గకుండా సమీకరణ ఎలా చేయాలి అనే అంశాలు ముందుగా మనం చర్చించుకుని కార్యరూపం ఇస్తే బాగుంటుందని అనుకుంటూ ఉన్నాం. ఈ సదస్సుకు ముఖ్యంగా యువకులు, విద్యార్థులు, మహిళలు, ఉద్యోగస్తులు గిరిజన సంఘాల నాయకులు, అన్ని రాజకీయ పార్టీలలో ఉన్న గిరిజనులు కలిసికట్టుగా పాల్గొనే విధంగా ప్రయత్నం చేయాల్సిన అవసరం ఉంది. దీనిపై మీ సూచనలు, సలహాలు ఆలోచనలు తెలియజేయాల్సిందిగా కోరుతున్నామని, దీనిపై చర్చించుకునేందుకు నన్ను నేరుగా బీజేపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో కలుసుకోవచ్చని ఆయన సూచించారు.

## డాక్టరేట్ అందుకున్న మురళికి ఘన సన్మానం



బుచ్చి డిసెంబర్ 8 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం మండలం పెనుబల్లి గ్రామానికి చెందిన మురళి యాదవ్ పిహెచ్‌డి డాక్టరేట్ అందుకున్న శుభసందర్భంగా గ్రామ ప్రజలు ఆయనను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎంపిటిసి సభ్యులు చేవూరు వినయ్‌నారాయణ మాట్లాడుతు ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే సమయంలోనే క్రమశిక్షణ,పట్టుదలతో ఒక లక్ష్యాన్ని సాధించాలనే సంకల్పంతో మురళి యాదవ్ విద్యనభ్యసించాడని వారు ప్రశంసించారు. ప్రస్తుతం ఆయన గీతాంజి కళాశాలలో ప్రొఫిసర్‌గా పనిచేస్తు ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దుతున్నాడని అన్నారు.ఈ సందర్భంగా ఆయనకు శాలువాలు కప్పి పూలమాలలు వేసి సన్మానించా రు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు పోలిరెరెడ్డి రామ్మోహన్‌రెడ్డి, కీలుకుప్ప శ్రీనివాస్‌యాదవ్, చేవూరు వినయ్‌నారాయణ, తాల్లపరెడ్డి శివకుమార్‌రెడ్డి, నరేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంధాలయాన్ని సందర్శించిన రిటైర్డ్ డిప్యూటీ డైరక్టర్



ఉలవపాడు, డిసెంబర్ 8, ప్రభాతవార్త ఉలవపాడు శాఖ ఆగ్రంధాలయాన్ని ఆదివారం గంతలో ప్రకాశం జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శిగా సేవలందించి పదోన్నతిపై డిప్యూటీ డైరక్టర్ గా బాధితులు తీసుకుని అనంతరం పదవీ విరమణ చేసిన వెన్నా పోలిరెడ్డి కుటుంబ సమేతంగా గ్రంధాలయాన్ని సందర్శించారు. వారి కుటుంబ సభ్యులు తిరుమల తిరుపతిలోని వెంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆ తదుపరి మార్గమధ్యలో ఉన్న ఉలవపాడు శాఖ గ్రంధాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పోలిరెడ్డి మాట్లాడుతూ తాను జిల్లా కార్యదర్శిగా ఉన్న సమయంలో మూడు సార్లు గ్రంధాలయ భవనం కోసం భవన దాత కోటిరెడ్డి సుచరిత రెడ్డిని కలిసి భవన నిర్మాణంలో ఆయన కీలక పాత్ర పోషించారని ఆయన తెలిపారు. గ్రంధాలయాన్ని సందర్శించి పుస్తకాలు, పాఠకులకు అందిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. గ్రంధాలయాన్ని ఇంత నీటుగా ఉంచిన గ్రంధపాలకుడు దాసరి కోటేశ్వరరావుని ఆయన అభినందించారు.

## కోలాటం జట్టుకు ప్రోత్సాహక బహుమతి



**కోవూరు, డిసెంబరు 8 ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గ పరిధిలోని పల్లిపాడు డైట్‌లో ఇటీవల నిర్వహించిన కళా ఉత్సవ్ పోటీల్లో జిల్లా స్థాయిలో జెబీఆర్ ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రథమస్థానం కైవసం చేసుకున్నారు. ఈ మేరకు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన ఈ కోలాటం ప్రదర్శించిన విద్యార్థులను మండల పరిషత్ ఉపాధ్యక్షుడు ఎస్. నరసింహులురెడ్డి 10 వేల రూపాయలు ప్రోత్సాహక నగదు బహుమతిగా వారికి అందజేశారు. ఈ నెల 9వ తేది విజయవాడలో జరుగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా తమ సత్తా చాటి పాఠశాల పేరు ప్రతిష్టలను మరింత ఇనుమడింపజేయాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి. శ్రీహరి, విద్యాకమిటీ చైర్మన్ ఏ. సునీల్, తదితరులు ఉన్నారు.

## బహిరంగ ప్రదేశాలలో మందుబాబులు ఆగడాలు

**బిట్రగుంట డిసెంబర్ 8 ప్రభాతవార్త :** బోగోలు, విశ్వనాధరావుపేట మేజర్ పంచాయతీలలో బహిరంగ ప్రదేశాలలో మందుబాబుల ఆగడాలు ఎక్కువఅయిపోయాయి. దీనివల్ల మహిళలు తీవ్ర అసౌకర్యంకు గురి అవుతున్నారు. ఇటీవల ప్రైవేట్ మద్యంషాపులు ఏర్పాటు చేయడంతో గ్రామాలలో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా ఏర్పాటు చేశారు. వీటి వల్ల మరింత మద్యం ప్రియులు శృతి మించిపోతున్నారు. ఇకనైనా ఎక్సయిజ్, పోలీస్ శాఖల అధికారులు స్పందించి అడ్డుకట్టవేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## విద్యార్థినులు చదువుకు మాత్రమే ప్రాధాన్యతను ఇవ్వాలి

**కావలిరూరల్, డిసెంబర్08 ప్రభాతవార్త :** ఈనాటి యువత విద్యార్థినులను ప్రలోభపెట్టి మోసం చేస్తున్నారని అలాంటివి నమ్మకుండా చదువుకుమాత్రమే ప్రాధాన్యతనిస్తూ ఉన్నతస్థాయికి చేరుకోవాలని కావలి 2వపట్టణ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ వి.గిరిబాబు తెలియచేశారు. కావలిపట్టణం బాపూజినగర్‌లోని ప్రభుత్వ బి.సి కళాశాల మరియు బాలికల వసతిగృహ సముదాయమునందు కావలి 2వపట్టణ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ వి.గిరిబాబు ఆధ్వర్యంలో ఆదివారం హాస్టల్ విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటుచేసి తగు సూచనలు, సలహాలు, పలుజాగ్రత్తలను తెలియచేయడమైనది. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్‌పెక్టర్ గిరిబాబు మాట్లాడారు. శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా యస్‌పి ఆదేశాల మేరకు బాలికల వసతి గృహములనందు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి వారికి అన్ని విషయాలలో ధైర్యము నింపి అవగాహన కల్పించాలని తెలియచేయడం జరిగింది. విద్యార్థినుల తల్లిదండ్రులు విద్యార్థులమీద పెట్టుకున్న ఆశలను అడియాశలు చేయవద్దని వారిని గౌరవించి బాధ్యతాయుక్తంగా ప్రవర్తించాలని కోరారు. విద్యతోనే ఉన్నతస్థాయికి చేరవచ్చునని ధైర్యంగా ఉండాలని ఏ సందర్భంలోనైనా సమస్య వచ్చినా భయపడకుండా మీ ఉపాధ్యాయులు, వసతిగృహ సంక్షేమ అధికారులకు, పోలీసువారికి తెలియచేయాలని కోరారు. పై కార్యక్రమంలో విశ్రాంత వసతిగృహ సంక్షేమాధికారి షేక్.భాష, ప్రిన్సిపాల్ యన్.లోకేష్, వసతిగృహ సంక్షేమాధికారులు యం.జయరామయ్య, చలపతి, విజయలక్ష్మి, నాగేశ్వరి, విద్యార్థినులు పాల్గొన్నారు.

## కోహో ఇంటిగ్రేటెడ్ లైబ్రరీ సిస్టం పుస్తక ఆవిష్కరణ

**కావలిరూరల్, డిసెంబర్08 ప్రభాతవార్త :** శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ప్రాంగణంలో డిసెంబర్ 7, 8వ తేదీల్లో జరిగిన టెంపుల్ 2024 అను జాతీయసదస్సులో భాగంగా కావలికి చెందిన పిబిఆర్ విశ్వోదయ ఇన్స్‌ట్యూట్ ఆఫ్ టెక్నాలజి అండ్ సైన్స్‌లో లైబ్రేరియన్‌గా పనిచేస్తున్న డాక్టర్ ఓ.శేషయ్య రచించిన కోహో ఇంటిగ్రేటెడ్ లైబ్రరీ సిస్టం అనే పుస్తక ఆవిష్కరణ జరిగింది. ఈ పుస్తకాన్ని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సిహెచ్ అప్పారావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యం.భూపతినాయుడు, ద్రావిడ విశ్వవిద్యాలయ వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ యం.దొరస్వామినాయుడు చేతులమీదుగా ఆవిష్కరణ జరిగింది. ఈ పుస్తకాన్ని పురస్కరించుకుని రచయిత శేషయ్య మాట్లాడారు. ఈ పుస్తకము గ్రంధాలయ నిర్వహణను డిజిటలైజేషన్ చేయడంలోనూ, సమర్థవంతంగా నిర్వహించడంలోనూ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియచేశారు. పలువురు గ్రంధాలయ ప్రొఫెషనల్స్‌పాల్గొని డాక్టర్ ఓ.శేషయ్యకు అభినందనలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో డెసిడాక్ డైరెక్టర్ డాక్టర్ కె.నాగేశ్వరరావు, ఇన్‌ఫ్లిబ్‌నెట్ డైరెక్టర్ దేవిక పి మడల్లి, ఆంధ్రప్రదేశ్ గ్రంధాలయసంఘం అధ్యక్షులు కల్కూర, జాతీయసదస్సు కార్యదర్శి ఆచార్య కొంగర సురేంద్రబాబు, తదితరులు పాల్గొన్నారు.

## కోహో ఇంటిగ్రేటెడ్ లైబ్రరీ సిస్టం పుస్తక ఆవిష్కరణ

**కావలిరూరల్, డిసెంబర్08 ప్రభాతవార్త :** శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ప్రాంగణంలో డిసెంబర్ 7, 8వ తేదీల్లో జరిగిన టెంపుల్ 2024 అను జాతీయసదస్సులో భాగంగా కావలికి చెందిన పిబిఆర్ విశ్వోదయ ఇన్స్‌ట్యూట్ ఆఫ్ టెక్నాలజి అండ్ సైన్స్‌లో లైబ్రేరియన్‌గా పనిచేస్తున్న డాక్టర్ ఓ.శేషయ్య రచించిన కోహో ఇంటిగ్రేటెడ్ లైబ్రరీ సిస్టం అనే పుస్తక ఆవిష్కరణ జరిగింది. ఈ పుస్తకాన్ని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సిహెచ్ అప్పారావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యం.భూపతినాయుడు, ద్రావిడ విశ్వవిద్యాలయ వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ యం.దొరస్వామినాయుడు చేతులమీదుగా ఆవిష్కరణ జరిగింది. ఈ పుస్తకాన్ని పురస్కరించుకుని రచయిత శేషయ్య మాట్లాడారు. ఈ పుస్తకము గ్రంధాలయ నిర్వహణను డిజిటలైజేషన్ చేయడంలోనూ, సమర్థవంతంగా నిర్వహించడంలోనూ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియచేశారు. పలువురు గ్రంధాలయ ప్రొఫెషనల్స్‌పాల్గొని డాక్టర్ ఓ.శేషయ్యకు అభినందనలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో డెసిడాక్ డైరెక్టర్ డాక్టర్ కె.నాగేశ్వరరావు, ఇన్‌ఫ్లిబ్‌నెట్ డైరెక్టర్ దేవిక పి మడల్లి, ఆంధ్రప్రదేశ్ గ్రంధాలయసంఘం అధ్యక్షులు కల్కూర, జాతీయసదస్సు కార్యదర్శి ఆచార్య కొంగర సురేంద్రబాబు, తదితరులు పాల్గొన్నారు.

## పెన్నసర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని క్రీడాపోటీలు

**కావలిరూరల్, డిసెంబర్08 ప్రభాతవార్త :** రాష్ట్రప్రభుత్వం పెన్నసర్ల సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 17వతేదీ జరగనున్న ఆల్ఇండియా పెన్నసర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని పెన్నసర్లకు క్రీడాపోటీలు నిర్వహిస్తున్నట్లు కావలితాలూకా పెన్నసర్లసంఘం అధ్యక్షులు ఆకుల రమణయ్య ఆదివారం తెలియచేశారు. ఈ క్రీడాపోటీలు ఈ నెల 10వ తేది మంగళవారం ఉదయం 9గంటల నుండి కావలి ఉదయగిరిరోడ్డులోని మినీస్టేడియంనందు నిర్వహిస్తున్నట్లు తెలియచేశారు. కావున పెన్నసర్ల సోదర, సోదరీమణులు అధికసంఖ్యలో ఈ క్రీడాపోటీల్లోపాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## కాళికాదేవి రూపంలో అంకమ్మ తల్లి



**విడవలూరు, డిసెంబర్ 8, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో గ్రామదేవతగా వెలసియున్న అంకమ్మ తల్లికి ఆదివారం పూజలు నిర్వహించా రు. ఉదయం అమ్మవారికి అభిషేకాలు,అర్చనలు,వివిధ రకాల పండ్లతో అలంకరణ చేశారు. సాయంకాలం అభిషేకం, కుంకుమార్చన పూల అలంకరణ, రాత్రి పల్లకి సేవ, భజన భక్త మండల వారిచే భక్తి గీతాలు కార్యక్రమం అత్యంత వైభవంగా జరిపారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమాలకు ఉభయకర్తలుగా ఆలయ సేవకులువ్యవహరించారు.ఆలయ అర్చకులు కొర్నాగిరి, సేవకులు పాల్గొన్నారు.

## 5 వ తేది హైందవ శంకారావంకు తరలి రండి



**సంగం డిసెంబర్ 8 ప్రభాతవార్త :** సంగంలోని స్దానిక ఆంజనేయస్వామి దేవస్దానంలో ఆదివారం సాయింత్రం హిందూ ధర్మ సమ్మేళనం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సంగం శ్రీరాజరాజేశ్వరీ దేవి జ్ఞానపీఠం పీఠాదిపతులు రాజరాజేశ్వనాందస్వామి ముఖ్య అతిధిగా పాల్గోన్నారు. ఈ సందర్బంగా స్వామి మాట్లాడుతు హిందూబందువులు అందరు కుటుంబ సమేతంగా స్దానిక దేవాలయానికి వారానికి ఒక్కసారి అయినా దర్శించుకోవాలని,గ్రామాలలో దేవుని కార్యక్రమాలలో పాల్గోని ప్రతి హిందూ బందువులు శివపురాణాం, విష్ణు పురాణం, రామయణ భారత భాగవతాలు వినాలని స్వామి కోరారు. దీని వల్ల దైవశక్తి పెరిగి రోగాలు తగ్గి సంపూర్ణ ఆరోగ్యం ,ఆత్మజ్ఞానం ధర్మాధర్మ వివక్షణ పెరుగుతుందని అన్నారు.ప్రతి హిందువు రోజు కొన్ని అద్యాయాలు భగవద్గీత చదవాలని స్వామి కోరారు. ప్రతి దేవాలయం ఒక ఆద్యాత్మిక ఆత్మజ్ఞాన క్షేత్రంగా తీర్చిదిద్దాలని దేవాలయం కోరికలు కొరకు కాదని ఆత్మ వికాస కేంద్రంగా మారాలని వివరించారు.ఈకార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ ప్రముఖులు బాలు సుబ్బారావు, కేశవయ్య,రాజగోపాల్ తదితరులు పాల్గోన్నారు.

## ఎంపీ వేమిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన టీడీపీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే



కందుకూరు, డిసెంబర్ 8, ప్రభాతవార్త కందుకూరు పట్టణంలోని కూరగాయాల మార్కెట్ సెంటర్‌లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహావిష్కరణకు ముఖ్య అతిధులుగా విచ్చేసిన నెల్లూరు పార్లమెంటు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుతో పాటు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందించినట్లు నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్డీఏ కూటమి తరుపున నెల్లూరు పార్లమెంటు ఎంపీగా భారీ మెజార్టీతో విజయం సాధించిన తర్వాత తొలిసారిగా కందుకూరు రావడంతో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి నియోజకవర్గం పరిధిలోని ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు భారీగా చేరుకుని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఘన స్వాగతం పలికినట్లు మోషే మీడియాకు తెలియజేశారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని కలిసిన వారిలో కందుకూరు నియోజకవర్గం ఎస్సీ సెల్ కార్యదర్శులు దువ్వూరి రమేష్ చంద్ర, గౌడపేరు ప్రసాదరావు, ఉలవపాడు మండలం తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి గద్దం నవీన్; కట్టా శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

## అయ్యప్పస్వామి పడిపూజలో పాల్గొనడం ఎంతో సంతోషం

### కావలి ఎమ్మెల్యే



**కావలి, డిసెంబర్08 ప్రభాతవార్త :** హరిహరపుత్ర అయ్యప్పస్వామి పడిపూజలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని, అయ్యప్పస్వామి కృపాకటాక్షాలు కావలి నియోజకవర్గ ప్రజలపై ఉండాలని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. ఆదివారం కావలి రూరల్‌మండలం రుద్రకోట గ్రామంలో వెలసిఉన్న శ్రీ అయ్యప్పస్వామి గుడిసన్నిధిలో పడిపూజ ఎంతో ఘనంగా జరిగింది. ఎమ్మెల్యే దగుమాటి పాల్గొన్నారు. ఆయనకు ఆలయకమిటి బాధ్యు లు ఘనస్వాగతం పలికారు. దుశ్శాలువాలతో, పూలమాలలతో సత్కరించారు. స్వామివారి తీర్ధప్రసాదాలు అందచేశారు. ఎమ్మెల్యే మాట్లాడారు. స్వామివారి చల్లనిచూపు కావలి ప్రజలపై ఉండాలన్నారు.

## బీఎంసీబీ చర్చిలో చిల్డ్రన్స్ క్రిస్మస్ ఆరాధన కార్యక్రమం



**ఉదయగిరి, డిసెంబర్ 8, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరిలో ఆదివారం బీఎంసీబీ చర్చిలో చిల్డ్రన్ క్రిస్మస్ ఆరాధన కార్యక్రమం జరిగింది. ప్రత్యేక సందేశం పాస్టర్ సుధీర్‌కుమార్ చిన్న పిల్లలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ డిసెంబర్ నెల మా సం అంతయు ఏసుప్రభు జన్మదినం గురించి బైబిల్‌లోని వాక్య సందేశం అందించారు. బాలురు, బాలికలు నడవవలసిన త్రోవను వారికి నేర్పినప్పుడు వారు పెద్దవారైనప్పుడు భయభక్తితో దేవుని యందు ఉంటారని అలాగే సమాజంలో కూడా మంచి నడవడికతో మెలుగుతారని తెలియజేశారు. సంఘ పెద్దలు, సంఘం అంతయు పాల్గొని ఆ చిన్న పిల్లలకు దీవెనలు అందించారు.

## మద్యం షాపులు ఎత్తేయాలంటూ నిరసన

**– మద్యం షాపును ఎత్తివేయండి మహా ప్రభో – కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సంజయ్ కుమార్**



**నెల్లూరు రూరల్, డిసెంబర్ 8, ప్రభా తవార్త :** నెల్లూరు వాకర్స్ రోడ్డులోని మద్యం షాప్‌ను ఎత్తివేయాలని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు. 34 రోజులుగా మద్యంషాపును ఎత్తివేయాలని శాంతియుతంగా పిల్లలు మహిళలు యువకులు వృద్దులు నిరసన తెలియజేస్తున్న ప్రభుత్వం పట్టించుకోలేదని వాపోయారు. పిసిసి అధ్యక్షుడు చేవూరు దేవకుమార్ రెడ్డి పిలుపుమేరకు నివాసిత ప్రాంతాల మధ్య ఎప్పుడు రద్దీగా ఉండే, చుట్టుపక్కల మసీదు, మదరసా ,దేవా లయాలు, బస్ స్టాప్, కూరగాయల షాపులు ఉండే ప్రాంతంలో మద్యం షాపు పెట్టడం అన్యాయ మని అడ్వకేట్ సుధీర్ అన్నారు,తాగుబోతుల వీరంగం చేసేలా , దొంగతనాలకు కేంద్రం అయ్యేలా ఈ ప్రాంతం తయారవుతుందని వెంటనే మద్యం షాపును ఎత్తివేయాలని సంజయ్ కోరారు కార్యక్రమంలో జుబేర్, ఇర్ఫాన్,అడ్వకేట్ ప్రతాప్, సుధాకర్ దీపక్ పాల్గొన్నారు.

## ప్రతి మండలంలో గురుకులం నిర్మిస్తాం : ఎమ్మెల్యే



**విడవలూరు, డిసెంబర్ 8, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే గిరిజన సంక్షేమ అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గిరిజన కార్పొరేషన్ ఏర్పాటుకు శ్రీకారం చుడడం జరుగుతుందని కోవూరు శాసనసభ్యురాలు ప్రశాంతి రెడ్డి వెల్లడించారు.పార్లపల్లి గ్రామంలో జరిగిన గిరిజన అవగాహన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరికి ఆధార్ కార్డులు తప్పనిసరిగా ఉండాలి లేనివారికి ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయడం, ఎస్టీ సబ్ ప్లాన్, సామాజిక వెనుకబడిన తరగతులకు నాణ్యమైన విద్యను అందించడం, ప్రతి మండలంలో గురుకుల పాఠశాల నిర్మాణం, కాలనీలలో సురక్షిత తాగునీరు, సిమెంట్ రోడ్లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అడపాల శ్రీధర్‌రెడ్డి,సత్యవోలు సత్యం రెడ్డి,బెజవాడ వంశీకృష్ణారెడ్డి, అడపాల జనార్దన్‌రెడ్డి, కృష్ణచైతన్య, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో ఆసక్తి పెంచడానికే చదవడం మాకిష్టం కార్యక్రమం



**ఉలవపాడు, డిసెంబర్ 8, ప్రభాతవార్త** విద్యార్థులకు చదవడంపై ఆసక్తిని పెంచడానికి చదవడం మాకిష్టం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గ్రంధపాలకుడు దాసరి కోటేశ్వరరావు అన్నారు. విద్యార్థులతో ముందుగా నీతి కథలు, స్టోరీలు, జీవిత చరిత్రల పుస్తకాలు చదివించడం ద్వారా విద్యార్థుల్లో ఆసక్తిని పెంచడమే కార్యక్రమ ఉద్దేశమని ఆయన తెలిపారు. ఉలవపాడు శాఖ గ్రంధాలయానికి అనుబంధ సంస్థ అయిన చాకిచర్ల గ్రంధా లయంలో లైబ్రేరియన్ రాణమ్మ ఆధ్వర్యంలో చదవడం మాకిష్టం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

## ఎమ్మెల్యేకు అడుగడుగునా అభినందనలు



విడవలూరు, డిసెంబర్ 8, ప్రభాతవార్త మండలం పార్లపల్లి గ్రామంలో జరిగిన ఏ ఆర్ డి స్వచ్చంద సేవ సంస్థ వరద బాధ్యతలకు సహాయ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కి గిరిజన మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని పుష్పాలు అందజేస్తూ అభినందనతో స్వాగతం పలికారు. కొద్దిసేపు ఎమ్మెల్యే పలు విష యాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గిరిజనులు, ఏ డి ఆర్ సమస్త డైరెక్టర్ బషీర్, కోవూరు మాజీ ఎంపీపీ యాకసిరి రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్ధులకు అన్నదానం చేసిన రామమూర్తి దంపతులు



కావలిరూరల్, డిసెంబర్ 8 ప్రభాతవార్త కావలిపట్టణ నివాసులు జవహర్‌భారతి కళాశాల ఉద్యోగులైన రామమూర్తి, మహేశ్వరి దంపతుల పెళ్లిరోజు సందర్భంగా ఆదివారం కావలిపట్టణం తుఫాన్‌నగర్‌లోని సంయుక్తసేవాసంస్థ కార్యాలయంలో ఆ సంస్థద్వారా చదువుకుంటున్న పేద విద్యార్థులకు అన్నదానం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సంయుక్తసేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర మాట్లాడారు. పెళ్లిరోజు సందర్భంగా మా సంస్థద్వారా చదువుకుంటున్న పేద విద్యార్ధులకు చికెన్ బిర్యాని పెట్టడం చాలా సంతోషంగా ఉందని తెలియచేశారు. ఇటీవల విజయవాడలో వరదల కారణంగా పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు తమ సంస్థద్వారా భోజనం ఏర్పాటుచేసి రామమూర్తి అందరికి ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ సందర్భంగా వారిని అభినందించడం జరిగింది. దాతలు రామమూర్తి, మహేశ్వరి దంపతులు మాట్లాడారు. తమ పెళ్లిరోజును సంయుక్తసేవాసంస్థ ద్వారా చదువుకుంటున్న పేదవిద్యార్థులమధ్య జరుపుకోవడం సంతోషంగా ఉందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో దాతలు రామమూర్తి, మహేశ్వరి దంపతులు పాల్గొన్నారు.

## దుప్పట్లు వితరణ



**బిట్రగుంట డిసెంబర్ 8 ప్రభాతవార్త:** బోగోలు మండలం విశ్వనాధరావుపేట పంచాయతీలోని రామస్వామిపాలెం నందు గల శ్రీ జ్ఞాన ప్రసన్నాంబ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం నందు ఆదివారం శ్రీ సాయి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దుప్ప ట్లు పంపిణీ జరిగింది చిడిపోతు కృష్ణకుమారి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులయినా చిడిపోతు పాప య్య ( రిటైర్డ్ హెడ్మాస్టర్) మరియు వారి కుటుంబసభ్యులు రామక్రిష్ణ,అనిత, కిరణ్,కవితలు (యుఎస్ఏ) సహకారం తో పేదలకు దుప్పట్లు వితరణగాఅందజేశారు. అవసరమైన వారికి తగువిధంగా స్పందించి పదిమందికి ఉపయోగపడాలనే సంకల్పంతో ఏర్పాటు చేసిన శ్రీ సాయి చారిటబుల్ ట్రస్ట్ఆధ్వర్యంలో గిరిజనులకు శివాలయ వ్యవస్థాపకులు , బత్తుల రవిచంద్ర, బత్తుల మల్లికార్జున, ఆధ్వర్యంలో దుప్పట్లు అంద చేశారు. రవిచంద్ర మాట్లాడుతూ కష్టకాలంలో నిరంతరం సహాయపడుతున్న శ్రీ సాయి చారిటబుల్ ట్రస్ట్ వారి సేవలను అభినందించారు. ఛారిటీ అధ్యక్షురాలు పొన్నగంటి మాధవి మాట్లాడుతూ చిడిపోతు కృష్ణ కుమారి జ్ఞాప కార్థం..ప్రవాస భారతీయులైన పెనికలపాటి రామకృష్ణ,వారి సతీమణిఅనిత, కొత్త పల్లికిరణ్, కవిత, చిడిపోతు పాపయ్య (రిటైర్డ్ హెడ్మాస్టర్) సహాయంతో దుప్పట్లు పంపిణీ చేశామని తెలిపారు. ఆలయ వ్యవస్థాపకులు బత్తుల రవిచంద్ర ,బత్తుల మల్లికార్జున గారు మరియు చారిటీ నిర్వాహకులు అళహరి పద్మావతి, సునీత, సాయి చరణ్ పాల్గొన్నారు.

## గిరిజనులకు అండగా ఉంటా :ఎమ్మెల్యే



**విడవలూరు, డిసెంబర్ 8, ప్రభాతవార్త** మండలం పార్లపల్లి పంచాయతీ ఆవరణంలో ఏ ఆర్ డి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో తుఫాన్ బాధ్యతలకు కోవూరు శాసన సభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి చేతుల మీదుగా వంట సరుకులు, పట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజనలు ఏ సమస్య ఉన్న నిర్భయంగా తెలియ చేయవచ్చని తెలిపారు. ఏ డి ఆర్ డైరెక్టర్ బషీర్ సేవలు మరువ లేని వని కొనియాడారు. గిరిజనులకు అన్ని రంగాల్లో ముందుకు తీసుకుపోతానని త్వరలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యానాదుల కార్పొరేషన్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టడం జరుగుతుందని తెలియ జేశారు. గ్రామంలో సమస్యలు ఉన్న టిడిపి నాయకుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేయమని అడిగే హక్కు ఉందన్నారు. ఎన్నికల సమయంలో ఇంటింటికి వచ్చి ఓట్లు అడిగినప్పుడు ఇప్పుడు ఎందుకు మా సమస్యలు పట్టించుకోవడం లేదు అని అడగండి నేను మీకు అండగా ఉంటానని తెలియజేశారు. అనంతరం తుపాన్ బాధితుల గిరిజనులకు వంట సరుకులు, పట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఎస్.కె మస్తాన్, ఏడిఆర్ సిబ్బంది, తాసిల్దార్ కే చంద్రశేఖర్, ఎస్సై పి. నరేష్ టిడిపి మండల నాయకులు అడపాల శ్రీధర్ రెడ్డి, సత్య వోలు సత్యం రెడ్డి, పాశం శ్రీహరి రెడ్డి, బెజవాడ గోవర్ధన్ రెడ్డి, చెముకుల కృష్ణ చైతన్య, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, దూది విజయ రాఘవన్, ఆవుల వాసు, తాత బాలకృష్ణ, సర్పంచ్ రామిశెట్టి స్వాతి, వెంకటేశ్వర్లు, ఏగురు చంద్రారెడ్డి, చిన్నబాబు, భాషా ఫౌండేషన్ వ్యవస్థాపకులు జనార్దన్ రావు, దిలీప్ కుమార్, కొమ్మి శ్రీధర్ నాయుడు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కావలిని కనకపట్నం చేయడమే తన లక్ష్యం :ఎమ్మెల్యే




**కావలి, డిసెంబర్8 ప్రభాతవార్త** కావలిని కనకపట్నం చేయడమే తన లక్ష్యమని కావలి శాసనసభ్యులు దగు మాటి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. ఆదివారం కావలిపట్టణం రామిరెడ్డితోటలో నిర్వహించిన రెడ్డిసంక్షే మ సంఘం ఆత్మీయసమ్మేళన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే దగుమాటికి రెడ్డి సంక్షేమసంఘం బాధ్యులు, ఆ కులస్తులు ఘనస్వాగతం పలికారు. పూలమాలలతో, దుశ్శాలువాలతో సత్క రించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. తాను అంచలంచలుగా ఎదిగానన్నారు. రైతుబిడ్డగా రైతు లకష్టాలు, సాధారణప్రజల కష్టాలు తెలుసునన్నారు. కావలిని అభివృద్ధిచేయడమే ధ్యేయమన్నారు. కులాన్ని రాజకీయాలకు ముడిపెట్టవద్దన్నారు. ప్రతిఒక్కరూ ఆర్థికంగా ఎదిగేందుకు చేయూతనివ్వాలన్నారు. రెడ్డి సంక్షేమసంఘం అధ్యక్షుడు, విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు, హోమియోవైద్యులు వింతా కృష్ణారెడ్డి, ట్రెజరర్, న్యాయవాది శ్రీధర్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. పట్టణంలోని రెడ్లకులస్తులు కుటుంబసభ్యులతోవచ్చి పాల్గొన్నారు.

**-సందడిచేసిన జబర్‌దస్త్ నటులు...** రెడ్డిసంక్షేమసంఘం ఆత్మీయసమ్మేళన కార్యక్రమంలో జబర్‌దస్త్‌ఫేమ్ నటులు సందడిచేశారు. నటులు హైపర్ ఆది, రైజింగ్ రాజు, బుల్లెట్ భాస్కర్, నరేష్, దొరబాబు, తదిత రులు పాల్గొన్నారు. ఆత్మీయసమ్మేళాన్ని వారు అలరించి అందరి ప్రశంసలు అందుకున్నారు.

## ఎమ్మెల్యే ఇంట్లో జబర్‌దస్త్ ఫేమ్ నటులు



**కావలి, డిసెంబర్8 ప్రభాతవార్త** కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి నివాసంలో జబర్‌దస్త్ ఫేమ్ నటులు ఆదివారం సందడి చేశారు. రెడ్డి సంక్షేమసంఘం కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన ఈ నటులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే దగుమాటితో ఆప్యాయతగా కాసేపు ముచ్చ టించారు. ఎమ్మెల్యేతోకలిసి అల్పాహార విందు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో జబర్‌దస్త్ ఫేమ్ నటులు హైపర్ ఆది, రైజింగ్ రాజు, బుల్లెట్ భాస్కర్, నరేష్, దొరబాబు, శాంతి, తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా షోల్డర్ రీప్లేస్‌మెంట్

### - శస్త్రచికిత్సలు అపోలోలో



**నెల్లూరు, డిసెంబర్8, ప్రభాతవార్త-వైద్యం** అపోలో స్పెషాలిటీ హాస్పిటల్‌లో అత్యాధునిక రోబోటిక్ విధా నంతో షోల్డర్ రీప్లేస్ మెంట్ సర్జరీలను విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు ఆ హాస్పిటల్ రోబోటిక్ సర్జన్ డాక్టర్ పమ్మి కార్తీక్‌రెడ్డి, సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ మదన్ మోహన్‌రెడ్డిలు వెల్లడించారు. ఆదివారం నగరంలోని చిల్డ్రన్ పార్కు సమీపంలో ఉన్న అపోలో ఆసుపత్రిలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానందరెడ్డి మదన్‌మోహన్‌రెడ్డిలు షోల్డర్ రీ ప్లేస్‌మెంట్ సర్జరీపై అవగాహన కల్పించారు. మొన్నటి వరకు సాంప్రదాయ పద్ధతుల ద్వారా జరిగే షోల్డర్ రీ ప్లేస్ మెంట్ సర్జరీలలో నేడు నూతన శకం ఆరంభమైందని అన్నారు. అపోలో హాస్పిటల్ లో రోబోటిక్ విధానం అందుబాటులో ఉందని, దీని ద్వారా 100 శాతంఖచ్చితత్వంతో షోల్డర్ రీ ప్లేస్ మెంట్ సర్జరీ నిర్వహించే అవకాశం ఉందన్నారు. రోబోటిక్ విధా నం ద్వారా చేసే సర్జరీలలో నొప్పి శాతం చాలా తక్కువగా ఉంటుందని, రోగి వేగంగా కోలుకునే అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. కంప్యూటరైజ్డ్ ప్లానింగ్ టెక్నాలజీ, సిటీ స్కాన్ ద్వారా శస్త్ర చికిత్స నిర్వహించే ఖచ్చితమైన ప్రదేశాన్ని గుర్తించడం జరుగుతుందన్నారు. దీర్ఘకాలికంగా భుజం నొప్పి అధికంగా ఉన్న వారు, సాధారణ శస్త్ర చికిత్సల ద్వారా నయం చేయలేని ఎముక పగుళ్లు ఉన్న వారు, భుజనం ఆపరేషన్లు విఫలమైన వారికి ఈ రోబోటిక్ విధానం ద్వారా షోల్డర్ రీ ప్లేస్‌మెంట్ శస్త్రచికిత్స చేస్తే 100 శాతం ఫలితం ఉంటుందని తెలియజేశారు. రోబోటిక్ విధానం ద్వారా చేసే ఈ శస్త్ర చికిత్స 100 శాతం సురక్షితమైందని చెప్పారు. భుజనం కీలు యొక్క దెబ్బతిన్న భాగాలను ముందుగా తొలగిస్తామని, దాని స్థానంలో ఎంతో సురక్షితమైన కృత్రిమ భాగాలను అమరుస్తామన్నారు. రోబోటిక్ విధానం ద్వారా షోల్డర్ రీప్లేస్‌మెంట్ సర్జరీ చేయించుకుంటే భుజం నొప్పి త్వరగా తగ్గిపోయి ఉపశమనం లభిస్తుందని, రీ ప్లేస్ మెంట్ ద్వారా అమర్చే ఇంప్లాంట్స్ ఎక్కువ కాలం మన్నుతాయని వెల్లడించారు. రోగికేవలం 6 వారాల్లోనే తిరిగి తన పనులు తను చేసుకోవచ్చని, రోజువారి సాధారణ వ్యాయామాలు కూడా చేసుకోవచ్చన్నారు. అపోలోస్పెషాలిటీ హాస్పిట ల్‌లో రోబోటిక్ షోల్డర్ రీ ప్లేస్‌మెంట్ సర్జరీలు 100శాతం విజయవంతంగా చేస్తున్నామని, ఈ అవకాశాన్ని రోగులు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ పమ్మి కార్తీక్ రెడ్డి, డాక్టర్ మదన్‌మోహన్‌రెడ్డి కోరారు.

## 70 ఏళ్ల వృద్ధులకి ఆయుష్మాన్ భారత్



నెల్లూరు, డిసెంబర్ 8, ప్రభాతవార్త-వైద్యం కేంద్ర ఆయుష్మాన్ భారత్ 70 ఏళ్ల వృద్ధులకు కూడా ఉచితంగా 5 లక్షల రూపాయలు హెల్త్ కార్డును అందిస్తోందని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి చిలక ప్రవీణ్ కుమార్ తెలి పారు. ఆదివారం నగరంలోని రామలింగాపు రం, 19వ డివిజన్ చాకలి వీధిలో, ఆయు ష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన(పీఎంజేఏవై) స్కీమ్, 70 సంవత్సరాలు దాటిన వృద్ధులను ఆయుష్మాన్ భారత్ పథకంలోకి ఎన్‌రోల్‌మెంట్ చేశాడు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ 70 దాటిన వృద్ధులు ఆదాయంతో సంబంధం లేకుండా ఎవరైనా నమోదు చేసుకోవచ్చని, దేశంలో ఎక్కడైనా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నెట్‌వర్క్ ప్రైవేటు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స చేసుకోవచ్చని ఆయన అన్నారు. 70 సంవత్సరాలు వయసు లోపల ఉండే వారికి రేషన్ కార్డు తప్పనిసరి అని, అలాగే ఆశా వర్కర్లు, అంగన్‌వాడీలకు కూడా ఈ స్కీం వర్తిస్తుందని ఆయన అన్నారు. మీ దగ్గరలో ఉన్న సీఎస్‌సీ, మీసేవాసెంటర్స్‌లో లేదా మొబైల్ యాప్ ఇన్‌స్టా ల్ చేసుకుని మీరే నమోదు చేసుకోవచ్చన్నారు. రామలింగాపురం మండల ప్రధాన కార్యదర్శి ముసునూరు సుబ్బారావు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# అధికారులకు కనీస పరిజ్ఞానం లేదా..?

- వేదికపై 13 మందికి పిలుపు
- సమావేశం ప్రారంభమై తదుపరి కుర్చీల కోసం బంతాట
- ఉపాధ్యాయుల్లో ఉన్న వర్గ విభేధాలే కారణమా..?
- కనపడని స్టేజి కమిటీ, పలువురు ఉపాధ్యాయులు
- మెగా పీటీఎం నిర్వహణకు ఆ పాఠశాల విద్యార్థుల చేత కుర్చీలు, బెంచీలు మోయించడం ద్వారా ఏం సందేశం ఇస్తున్నట్లు..?

**గుడ్లూరు, డిసెంబర్ 8, ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఆశయా లు లక్ష్యాలకు తూట్లు పొడిచే సమావేశం కార్యక్ర మానికి అధికారులు తూట్లు పొడిచారని ఆరో పణలు దండిగా వినిపిస్తున్నాయి. పేద వర్గాలకు ప్రభుత్వ పాఠశాల ద్వారా వారి బిడ్డల భవిష్యత్తు కోసం సల హాలు సూచన కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మ కంగా అమలు చేస్తున్న ఈ కార్యక్రమం ఆదిలోనే కొంత మంది అధికారుల నిర్లక్ష్యం ద్వారా నవ్వుల పాలు అవుతుందనే ఆరోపణలు వస్తున్నాయి. శని వారం గుడ్లూరు మండల కంప్రదంలో జరిగిన ఈ కార్యక్రమానికి తొలుత అధికారులు అతిథులుగా 13 మందికి ఆహ్వానం అందించగా 13 మంది కార్యక్ర మానికి హాజయ్యారు. ఈ సమయంలో వేది కపై ఏడు కుర్చీలు వేయడంతో 13 మంది హాజరు కావడంతో కుర్చీల కోసం బంతి ఆట ఆడే విధంగా అప్పటికప్పుడు కుర్చీలు వేదికపై తెప్పించడం లక్ష్యాలను నెరవేర్చుతారా అనే అభిప్రాయాలు ప్రజల నుండి వస్తున్నాయి. సమావేశం ఒక పది ఇర వై నిమిషాలు ఆలస్యం అయినా సరిగాని రెండు గం టలు ఆలస్యంగా నిర్వహించడం వెనుక కార్యక్ర మా న్ని అటకెక్కించడమా లేక ప్రభుత్వాన్ని విమర్శ లు పాలు చేయటమా అనే అభిప్రాయాలు ప్రజల నుం డి వస్తున్నాయి. ఈ కార్యక్రమాన్ని నిర్వహించేం దు కు ముందుగా 13 కమిటీలు ఏర్పాటు చేసినప్పటికి స్టేజీ కమిటీ వారు ఈ కార్యక్రమం నిర్వహన సమ యంలో కనపడకపోవడంతో గమనార్హం. ఉపాధ్యా యుల్లో ఉన్న వర్గ విభేధాలు కారణంగా పలువురు ఉపాధ్యాయులు పాఠశాలకు హాజరై కార్యక్రమానికి దూరంగా ఉన్నారన్న విమర్శలు ఆ పాఠశాల ఉపా ధ్యాయ వర్గాల్లో వినిపిస్తున్నాయి. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించే సమయంలోనే విద్యార్థుల తల్లిదండ్రులు చూస్తుండగానే విద్యార్థుల చేత కుర్చీలు, బెంచీలు మోయించడంపై పలువురు విద్యార్థులు తల్లిదండ్రు లు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలకు చదువుకునేందుకు పంపిస్తే ఇలా పను లు చేయిస్తారా ప్రతి రోజు ఇదే విధంగా ఏదో ఒక పనులు విద్యార్థులతో చేయిస్తున్నారా అన్న అను మానాలను విద్యార్థుల తల్లిదండ్రులు వ్యక్తం చేశారు. ఇంత మంది ఉపాధ్యాయులు ఉండగా పిల్లలతో ఎందుకు పని చేయిస్తున్నారని వారు ప్రశ్నించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా ఎమ్మెల్యే, ఉన్నత స్థాయి అధికారులు కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ సమావేశంలో ఎస్ఎంసీ చైర్మన్ మహేంద్ర, ఎంపీపీ పులి రమేష్, ఎంపీడీఓ వెంకటేశ్వరరావు, తహశీల్దార్ స్వర్ణ, ఎంపీటీసీ చెన్నారెడ్డి వరలక్ష్మి, సర్పంచ్ పాలకీర్తి శంకర్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నీలాంబరి, వీఆర్వో చలమారెడ్డి, టీడీపీ నాయకులు పువ్వాడి వేణు గోపాల్, మేకపోతుల రాఘవులు, పాలకీర్తిబ్రహ్మయ్య, యువ నాయకులు పారా వైష్ణవ్, జనసేన నాయ కు లు అన్నంగి చలపతి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస్‌రాజుకు కామధేను అవార్డు



**సైదాపురం, డిసెంబర్ 8, ప్రభాతవార్త** మం డల పరిధిలోని పాలూరురాజుపాలెం గ్రామానికి చెందిన రాష్ట్ర ప్రభాస్ ఫ్యాన్స్ అధ్యక్షుడు కొం దూరు శ్రీనివాస్‌రాజు(యోగి)రాష్ట్ర స్థాయిలో సో షల్ సర్వీసు విభాగంలో చేసిన సేవలను గుర్తిం చి విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ వారి ఆధ్వర్యంలో తె లంగాణ రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్ సూరేపల్లి నంద చేతుల మీదుగా ఆదివారం హైదరాబా ద్ లో అతిరథ మహారథుల సమక్షంలో కామధేను అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఏఎస్ పేట దర్గాలో పోలంరెడ్డి ప్రత్యేక పూజలు



**కోవూరు, డిసెంబరు 8 ప్రభాతవార్త :** ఏఎస్ పేటలో ఉన్న హజరత్ నాయబ్ రసూల్ దర్గాలో ఆదివారం జరుగు తు న్న పూజా కార్యక్రమాల్లో ఆంధ్రప్రదేశ్ ఎన్విరాన్‌మెంట్ మేనేజ్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోలంరెడ్డి దినే ష్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయనను ఆలయ మర్యాదలతో స్వాగతించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఉన్నారు.

## అంతర్ కళాశాల అథ్లెటిక్స్‌లో విద్యార్థుల ప్రతిభ



**కోవూరు, డిసెంబరు 8 ప్రభాతవార్త :** విక్రమ సింహపురి అంతర్ కళాశాలలకు సంబంధించిన అథ్లెటిక్స్ విభాగంలో కావలి జవహర్ భారతిలో జరిగిన పోటీల్లో వైకేఆర్‌అండ్‌కే డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులు బంగారు, వెండి, కాంస్య పతకాలను మొత్తం పదింటిని సాధించి తమ కళాశాల పేరుప్రతిష్టలను మరింత ఇనుమడింపజేశారని ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీప్రసూన తెలిపారు. అథ్లెటిక్స్ విభాగంలో వంద మీటర్లు, 200 మీటర్లు, 400 మీటర్లు, 4x100 రిలే పరుగుమందెంలో తమ కళాశాలకు చెందిన విద్యార్థులు ఎన్. శరత్‌చంద్ర, ఎన్. లతీఫ్ కుమార్, టి. శ్రీకాంత్, ఎం. నానిలు మొత్తం నాలుగు బంగారు పతకాలు, మూడు వెండి పతకాలు, మూడు కాంస్య పతకాలు సాధించారన్నారు. డిసెంబర్ 26 నుంచి 30 వరకు గ్వాలియర్‌లోని కళింగ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్‌లో జరిగే జాతీయ అంతర్ విశ్వ విద్యాలయ అథ్లెటిక్ మీట్‌కు తమ కళాశాలకు చెందిన విద్యార్థులు ఎన్. శరత్‌చంద్ర, ఎన్. లతీఫ్‌కుమార్‌లు ఎంపికయ్యారని, ఇందుకు వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నామన్నారు.

## ప్రతిభాశాలి.. ఈ దొరస్వామి






**కోవూరు, డిసెంబరు 8 ప్రభాతవార్త :** కోవూ రులోని లక్ష్మీనగర్‌కు చెందిన సాంఘిక శాస్త్ర ఉపా ధ్యాయులు కె. దొరస్వామి పల్లిపాడు ప్రభుత్వ ఉ న్నత పాఠశాలలో పనిచేస్తున్నారు. ఇటీవల కాలం లో హాస్య, వ్యంగ్య, చిత్ర కళాకారులుగా ఆయన విశేషంగా రాణిస్తున్నారు. ప్రముఖ కార్టూనిస్ట్ జి. పద్మదాస్, హాస్యానందం సంయుక్తం నిర్వహించి న గుళ్లపల్లి అరుణకుమారి స్మాల్ కార్టూన్ పోటీల్లో ప్రథమ బహుమతి కైవసం చేసుకున్నారు. ఇటీవల విజయవాడలో కార్టూన్ గో తెలుగు వారు నిర్వహించిన దీపావళి కార్టూన్ పోటీల్లో కూడా దొరస్వామి ప్రథమ బహుమతి సాధించారు. హా స్యంతో పాటు వ్యంగం, సామాజిక స్పృహ గల కార్టూన్‌లు దొరస్వామి ప్రత్యేకత. కేరికేచర్‌లు గీయ డంలో కూడా రాష్ట్రస్థాయిలో ఈయన పేరు పొం దారు. 26వ తేది రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని నెల్లూరులోని సింహపురి ఎఫ్ఎం స్టేషన్‌లో ప్రసంగించడం వీరి బహుముఖ ప్రజ్ఞకు తార్కానం. కార్టూన్ పోటీల్లో ప్రథమ స్థానం సాధించిన దొర స్వామిని సహచర ఉపాధ్యాయులు, బంధుమిత్రులు ప్రత్యేకంగా అభినందించారు.

## వివాహా వేడుకల్లో మాజీ మంత్రి ప్రసన్నకుమార్‌రెడ్డి



**బుచ్చి డిసెంబర్ 8 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని రేబాల గ్రామానికి చెందిన వైసిపి నాయకులు బోగోలు దయాక ర్‌రెడ్డి కుమార్తె కళ్యాణి, హరి కృష్ణారెడ్డి ల వివాహ మహోత్స వానికి వైఎస్ ఆర్ కాంగ్రెస్ అధి కార ప్రతినిధి నల్లపరెడ్డిప్రసన్న కుమార్‌రెడ్డి, పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. బుచ్చి మండల పార్టీ అధ్యక్షులు చెర్లో సతీష్‌రెడ్డి, 7 వ వార్డు కౌన్సిలర్ షేక్ షకిలాబేగం, 7 వవార్డు ఇన్‌చార్జి మైనార్టీనాయకులు షేక్ అల్లాబక్షు వివాహానికి హాజరై వదూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## నాటు తుపాకి పేలి గిరిజనుడు మృతి



**రాపూరు,డిసెంబరు 8ప్రభాతవార్త** మండలంలోని పెనుబర్తి గ్రామానికి చెందిన సుధకార్ అనే గిరిజ నుడు నాటు తుపాకి పేలడంతో మృతి చెందాడు. పెనుబర్తి గ్రామానికి చెందిన ముగ్గురు గిరిజనులు శనివారం రాత్రి అడవిలో పందుల వేటకు వెల్లగా ప్రమాదవశాత్తూ నాటు తుపాకి పేలడంతో సుదా కర్ తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడ్డ సుధాకర్ ను చికిత్స నిమిత్తం రాపూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగాసుధాకర్ మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు.

## సేవ చేసినందుకు డాక్టర్ బిరుదు ఇచ్చారు




**ముత్తుకూరు, డిసెంబర్ 8, ప్రభాతవార్త** తాను ఆదరణ ట్రస్టును ఏర్పాటు చేసి దాని ద్వారా కొన్ని సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించడంతో డాక్టర్ బిరు దు ఇచ్చారని దూడల సుధాకర్ తెలిపారు. జర్మనీకి చెందిన ఇంటర్నేషనల్ పీస్ యూనివ ర్సిటీ వారి చేతుల మీదుగా తమిళనాడులోని ఊటీలో ఆదివారం గౌరవ డాక్టరేట్ పట్టాను అందజేశారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ వారు నాకు ఈ బిరుదు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆదరణ ట్రస్టును ఏర్పాటు చేసి ముత్తుకూరు వెంకటాచలం మండలాల్లు అలాగే ఇతర మండలాల్లో కూడా సేవ కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని సుధాకర్ తెలిపారు.

## పదిమంది పేకాట రాయుళ్ళు అరెస్టు

### లక్షా మూడు వేల రూపాయాలు స్వాధీనం

**చేజర్ల డిసెంబర్ 8 ప్రభాతవార్త** చేజర్ల మండలం ఆదూరుపల్లి సమీపంలో ఉన్న జామాయిల్ తోటలో ఆదివారం పేకాట ఆడుతున్న పదిమంది పేకాట రాయుళ్ళును సంగం సిఐ వేమారెడ్డి ఆద్వర్యంలో పోలీసులు పట్టుకున్నారు. వారి వద్ద నుండి ఒక్క లక్షా మూడు వేల రూపాయాలు నగదు, 8 మోటార్‌బైకులు, పదిసెల్ పోన్లు స్వాధీనం చేసుకున్నారు. పక్కా సమాచారంతో దాడులు నిర్వహించి వారిని పట్టుకొని కేసు నమోదు చేశారు. ఈ దాడుల్లో ఏఎస్‌పేట ఎస్ఐ సైదులు, చేజర్ల పోలీసులు పాల్గొన్నారు.

## వైభవంగా హరిహర సుతుని పడిపూజలు





**కలువాయి డిసెంబర్ 8 ప్రభాతవార్త** హరిహర సుతుడు అయ్యప్పస్వామి పడి పూజలను మండల కేంద్రమైన కలు వాయిలో అయ్యప్ప దీక్ష చేపట్టిన అయ్యప్ప స్వాములు వైభవంగా నిర్వహించారు. యాదవ్ పాళెంలోని కట్టెబోయిన హరికృష్ణ స్వామి ఇంటి నందు అదే విధంగా బెస్త పాళెంలోని పామూరు శివకృష్ణ స్వామి ఇంటి నందు వారి కుటుంబసభ్యుల ఆధ్వ ర్యంలో అయ్యప్పస్వామి పడిపూజలను పెద్ద ఎత్తున అయ్యప్ప స్వాములతో కలిసి నిర్వహించారు. మహాగ ణపతి, అయ్యప్పస్వామి, సుబ్రహ్మణ్యం స్వాములకు అరటి మందిరాలను ఏర్పాటు చేసి ప్రత్యేక పూలతో అలంకరణ చేశారు. పూజా కార్యక్రమంలో భాగంగా స్వామి వార్లకు పంచామృతాభిషేకాలు, అష్టోత్తర సహస్ర నామ పూజలు, నిర్వహించిన జ్యోతి పూజలు స్వామి వార్ల భక్తి పాటల కచ్చేరి భక్తులను ఆకట్టుకుంది. అ నంతరం భక్తులకు తీర్ధ ప్రసాదాలతో పాటు అన్నప్రసాద వితరణను నిర్వహించారు. పురోహితులు ప్రస న్నకుమార్ పూజలను నిర్వహించగా గురుస్వాములు మస్తానయ్య, లక్ష్మయ్య శివస్వాములు అయ్యప్ప భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## జిల్లా బధిరుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**నెల్లూరు అర్బన్, డిసెంబర్ 8, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా బధిరుల సంఘం నూతన కార్యవర్గ ఎన్ని కలు ఆదివారం ఐఆర్సిఎస్ బ్లడ్ బ్యాంక్ లో నుతన కార్యవర్గ ఎన్నికల నిర్వహించడం జరిగింది ఈ ఎన్ని కలు ఉదయం 10 గంటలు నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహించారు నెల్లూరు జిల్లాలోని సమస్త, బధిర సభ్యులు అందరూ హాజరై ఎన్నికలు విజయవంతం చేశారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గంలో అధ్యక్షులుగా మల్లేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా బీ. వెంకటే ష్, కార్యదర్శిగా నరేష్, కోశాధికారిగా సీ హెచ్ వెంకటేష్, కార్యవర్గ సభ్యులు గిరితేజ చైర్మన్‌గా మస్తా నయ్య వైస్ చైర్మన్‌గా ప్రవీణ్ జిల్లా బధిరుల సంఘం నూతన కార్యవర్గంగా ఎన్నుకున్నారు.

# రోడ్డుప్రమాదంలో నలుగురు మృతి, నలుగురికి తీవ్రగాయాలు



### సిరిపురం గ్రామంలో తీవ్ర విషాదం

**కావలిరూరల్, డిసెంబర్8 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం సిరిపురం గ్రామానికి చెందిన ఎలక్ట్రీషియన్ తుళ్లూరు సురేష్, తుళ్లూరు వనిత, ఉ ప్పాల ఏబులు, తాతా తిరుపతి, ఉప్పాల శ్రీను, ఉ ప్పాల ప్రణయ్, ఉప్పాల ఆదిలక్ష్మి, తాతా కౌసల్యలు కొత్తకారుకు పూజలు చేయించుకోవడం కొరకు మరి యు వీరిలో కొందరు ఆంజనేయస్వామి మాలధారణ విరమణ చేయుటకు మొత్తం 8మంది కొత్తకారులో తెలంగాణలోని కొండగట్టు ఆంజనేయస్వామివద్దకు వెళ్లి తిరిగి స్వగ్రామమైన సిరిపురంకు వస్తున్న క్రమం లో ఆదివారం తెల్లవారుజామున పల్నాడుజిల్లా పిడు గురాళ్ల బ్రాహ్మణపల్లి సమీపాన ఘోరరోడ్డుప్రమాదం జరిగింది. కారు

అతివేగంగా వెళ్లి చెట్టుకు ఢీ కొనడంతో తుళ్లూరు సురేష్(35), తుళ్లూరు వని త(32), ఉప్పాల ఏబులు(60), తాతా తిరుపతి(55) ఈ నలుగురు అక్కడికక్కడే మృతిచెందడం జరి గింది. మిగిలిన నలుగురికి తీవ్రగాయాలవడంవలన మెరుగైన వైద్యంకోసం గుంటూరుకు తరలించడం జరిగింది.

వీరి స్వగ్రామమైన సిరిపురం గ్రామంలో తీవ్రవిషాదఛాయలు నెలకొన్నాయి. వీరంతా ఒకే గ్రామానికి చెందినవారైనందున ఆ గ్రామంలో వారి కుటుంబసభ్యులు ఈ విధంగా చాలా బాధాకరమని ఆవేదన చెందుతున్నారు.